

ఎగ్జిబిషన్‌లో చేనేత వస్త్రాలను కొనుగోలు చేస్తున్న మహిళలు

ఆకట్టుకుంటున్న హ్యాండీక్రాఫ్ట్ ఎగ్జిబిషన్

వనస్థలిపురం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): వనస్థలిపురం ఓపెన్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటుచేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా ఎగ్జిబిషన్ అండ్ సేల్ ఆకట్టుకుంటున్నది. ఇందులో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, డిజైనర్ శారీస్, కాంతా వర్క్స్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్, లినెన్, కలంకారీ, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జువెలరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి టాయ్స్ ఇతర అనేక చేనేత ఉత్పత్తులు ఉన్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు అక్బర్ అలీ మాట్లాడుతూ చేనేత కళాకారులను ఆదుకునేందుకు ఏర్పాటు చేసిన హస్త కళా ప్రదర్శనను ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా పేరుగాంచిన చేనేత ఉత్పత్తులను ఎగ్జిబిషన్‌లో ఉంచామన్నారు. అన్ని వర్గాల ప్రజలు కొనుగోలు చేసే విధంగా ధరలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రదర్శన రోజూ ఉదయం 10.30 నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సత్యనారాయణరెడ్డి, తదితరులు

కాంగ్రెస్‌లో చేరిన చంద్రశేఖర్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో 100 మంది కార్యకర్తలతో కలిసి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్‌రెడ్డి రంగారెడ్డి కండువా కప్పి చంద్రశేఖర్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. త్వరలో జరగనున్న ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు, టీపీసీసీ కార్యదర్శి వల్లె నారాయణరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అయ్యప్పరెడ్డి, రాజు, కృష్ణారెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి, బాబు, విజయశేఖర్‌రెడ్డి, నర్సింగ్ దాసరి, సముద్రాల మహేష్‌గౌడ్, అశోక్‌రెడ్డి, సంజీవ్, పెంటయ్య పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మిరెడ్డి, కమిటీ అధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి కాటేపల్లి రాజేశ్వర్, తదితరులు

రాజరాజేశ్వరి ఆలయ అష్టమ వార్షికోత్సవాలు

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ముసారాంబాగ్‌లోని శ్రీ దుర్గా రాజరాజేశ్వరీ ఆలయ అష్టమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. అర్చకుడు దేశపతి నాగరాజు పర్యవేక్షణలో వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ఉదయం మూల విరాట్ విగ్రహాలకు అభిషేకం అనంతరం చండీహోమం జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకంటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కాటేపల్లి రాజేశ్వర్, కోశాధికారి కాసుల జంగయ్య, విష్ణువర్ధన్ యాదవ్, ఉపాధ్యక్షులు నర్సింహ, శ్రీనివాస్‌గౌడ్, జంగారెడ్డి, మహిపాల్‌రెడ్డి, కార్యవర్గసభ్యులు కృష్ణాగౌడ్, పాండు పాల్గొన్నారు. ముసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందడి విజయసింహారెడ్డి, మలక్‌పేట ఏ బ్లాక్ అధ్యక్షుడు బద్దం సురేందర్‌రెడ్డి. బీజేపీ నాయకులు బొక్క మధుసూదన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కొప్పుల దినేష్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణకు స్వాగతం పలుకుతున్న టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి, చిలుక ఉపేందర్‌రెడ్డి, తదితరులు

తుక్కుగూడ సభను విజయవంతం చేయాలి

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

ఎల్బీనగర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో శనివారం జరగనున్న జన జాతరసభను విజయవంతం చేయాలని పరిశీలకులు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆర్‌కేపురంలోని టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి నివాసంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీ, ముఖ్యనేతలు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. సభకు బూత్, డివిజన్, నియోజకవర్గం, రాష్ట్రస్థాయి నేతలు తరలిరావాలని కోరారు. సమావేశంలో మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి కిచ్చెనగారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, సుధాకర్‌రెడ్డి, ఆకుల అరవింద్‌కుమార్, బేర బాలకిషన్ పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం తుక్కుగూడలో నిర్వహించనున్న "జనజాతర" బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దఅంబర్‌పేట్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ నేతలు పాల్గొననున్న సభకు మున్సిపాలిటీని నుంచి కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. మధ్యాహ్నం మూడు గంలకు పెద్దఅంబర్‌పేట్ చెక్‌పోస్టు వద్ద నుంచి సభకు భారీ ర్యాలీగా వెళ్లనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ 3 గంటలకు పెద్దఅంబర్‌పేట్ చెక్‌పోస్టు వద్దకు రావాలని పిలుపునిచ్చారు.

చంపాపేట : తుక్కుగూడ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. చంపాపేటలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్ నేతృత్వంలో సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చినట్లు తెలిపారు.



బీజేఆర్‌భవన్‌లోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యువజన నాయకుడు చిలుకా ఉపేందర్‌రెడ్డి, తదితరులు



ఎల్బీనగర్‌లో నివాళులర్పిస్తున్న టూరిజం కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, తదితరులు



అంబేద్కర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బేర బాలకిషన్, ఆకుల అరవింద్‌కుమార్, ధన్‌రాజ్‌గౌడ్, శంకర్‌యాదవ్, తదితరులు



ఎల్బీనగర్‌లో నివాళి అర్పిస్తున్న టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్, కాంగ్రెస్ నాయకులు



ఎల్బీనగర్‌లో నివాళి అర్పిస్తున్న బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, తదితరులు



సాహెబ్‌నగర్‌లో నివాళి అర్పిస్తున్న బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, తదితరులు



సైదాబాద్‌లో నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ స్వర్ణలతారెడ్డి



నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, మలక్‌పేట బీఆర్ఎస్ ఇన్‌చార్జి తీగల అజిత్‌రెడ్డి, ముసారాంబాగ్ డివిజన్ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత, కార్పొరేటర్ భాగ్యలక్ష్మిరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి,తదితరులు



జగ్జీవన్‌రాంకు నివాళులర్పిస్తున్న హైదరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్, నాయకులు ఆనంద్, మోజేస్, చిట్టుపాక ప్రభాకర్, తదితరులు

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

వనస్థలిపురం, ఏప్రిల్ 5 (ఆంధ్ర జ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘం సంస్కర్త, రాజకీయ వేత్త, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఎల్బీనగర్, వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్‌లో ఘనంగా జరిగాయి. టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధక్షులు సామ రంగారెడ్డి, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, టూరిజం కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, ఆడాల రమేష్, జోగురాములు, యాదగిరి, చిరంజీవి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఎల్బీనగర్ : కొత్తపేటలోని బీజేఆర్‌భవన్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, కొండ్ర శ్రీనివాస్, దుబ్బాక శేఖర్, సాజిద్, మురళీధర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మారం దేవేందర్, రవీందర్‌రావు, అల్లాఉద్దీన్ పటేల్, పెంబర్తి శ్రీనివాస్, అనురాధ, సరిత, రమేష్, కాంగ్రెస్ నాయకులు లింగస్వామిగౌడ్, కిరణ్‌కుమార్, జ్ఞానేశ్వర్ యాదవ్, సైదులు, యాదవరెడ్డి, కల్యాణ్, భూపాల్‌రెడ్డి నివాళి అర్పించారు. సరూర్‌నగర్, అంబేద్కర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, తెలంగాణ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బేర బాలకిషన్, కాంగ్రెస్ నాయకులు ఆకుల అరవింద్‌కుమార్, ధన్‌రాజ్‌గౌడ్, శంకర్‌యాదవ్, బబ్బూరి ఆనంద్‌కుమార్‌గౌడ్, జంగారెడ్డి, రంజిత్, రమేష్ గౌడ్ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు.

కొత్తపేట : కొత్తపేట డివిజన్ రాజీవ్‌గాంధీనగర్-2లో కార్పొరేటర్ పవన్‌కుమార్ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాలనీ అధ్యక్షులు స్వామి, ప్రతినిధులు సైదులు, అశోక్, మల్లేష్, నాగరాజు, గురువారెడ్డి పాల్గొన్నారు.

హయత్‌నగర్ : తుర్కయంజాల్ మునిపల్ కార్యాలయంలో కమిషనర్ సత్యనారాయణరెడ్డి, సిబ్బంది జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యాలయ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, సిబ్బంది ప్రవీన్, హరీస్, దయానంద్ పాల్గొన్నారు. హయత్‌నగర్ దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. హయత్‌నగర్‌లోని జగ్జీవన్‌రాం విగ్రహానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ నాయకులు బండారు భాస్కర్, ఉగాది ఎల్లప్ప, పారంద స్వామి, ఎర్ర రవీందర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్, జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, నక్క జంగయ్యగౌడ్, కడారి పెంటయ్య, సుక్క వెంకటేశ్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కమిషనర్ రవీందర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఈఈ అశోక్‌కుమార్, మేనేజర్ కిరణ్‌కుమార్, శానిటరీ ఎస్ఐ దశరథ, ఆర్ఐ హరికుమార్, రమాదేవి, మంగాదేవి, సరోజా, అంజలి, జమునా, రంజీత్, మల్లేష్, మహేష్ పాల్గొన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో సామాజిక జన జాగృతి అధ్యక్షుడు తొంట బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధానకార్యదర్శి యాదగిరి, జగన్, లింగస్వామిగౌడ్ పాల్గొన్నారు.

సైదాబాద్ : సైదాబాద్‌లో మాజీ కార్పొరేటర్ స్వర్ణలతారెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పగిల్ల శ్రీనివాస్ రెడ్డి మాదన్నపేటలో బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు సహదేవ్ యాదవ్, నేతలు నిరంజన్ యాదవ్, మోహనకృష్ణ, ప్రేమ్‌కుమార్, యుగేందర్, గౌతంలు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చంపాపేట : చంపాపేట చౌరస్తాలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి టీపీసీసీ ప్రచార కార్యదర్శి మధుయాష్కీగౌడ్, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ కార్పొరేటర్లు సామ రమణారెడ్డి, వజీర్ ప్రకాష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, రఘునందన్‌రెడ్డి, ఆల వెంకట్‌రెడ్డి, రమాకాంత్ గుప్తా, గౌతంరెడ్డి, నిషికాంత్‌రెడ్డి, రాము పాల్గొన్నారు. బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆలయ ధర్మకర్తలు అంజిరెడ్డి, మేక సురేందర్‌రెడ్డి, నాయకులు వెంకటేష్‌గౌడ్, సదానంద్ రెడ్డి, శివగౌడ్, యాదగిరి, ఉమామహేశ్వర్, వసంత పాల్గొన్నారు. చంపాపేట చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాశం శ్రీశైలం, సిల్వేరు అనిల్‌కుమార్, శ్రవణ్‌కుమార్, సుమిత్‌సింగ్, బానుక రమేష్, బైగళ్ల రవీందర్, రాము, సాయిప్రసాద్ పాల్గొన్నారు. చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బైరామల్‌గూడలో వేడుకలు జరిపారు. ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఛైర్మన్ మిద్దెల జితేందర్ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిట్టా సురేందర్‌రెడ్డి, బద్రీనాథ్, తోకటి కిరణ్, కారుకొండ శివ, సురేందర్, యాదగిరి, చింటూ, వెంకటేష్, సురేష్, గణేష్, అనిత పాల్గొన్నారు.

హస్తినాపురం డివిజన్‌లోని సుభాష్‌చంద్రబోస్ కాలనీలో జయన్న ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రుక్కమ్మ, నర్సింహ, ఎల్లయ్య, సూర్యప్రకాష్, మంద జయన్న, జైపాల్, లక్ష్మయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



హయత్‌నగర్‌లో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, తదితరులు



తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కమిషనర్ సత్యనారాయణరెడ్డి, సిబ్బంది



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు మందడి విజయసింహారెడ్డి, మలక్‌పేట ఏ బ్లాక్ అధ్యక్షుడు బద్దం సురేందర్‌రెడ్డి, తదితరులు



జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్



చంపాపేటలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి



బైరామల్‌గూడలో నివాళులర్పిస్తున్న టీపీసీ సేవాదళ్ ఛైర్మన్ మిద్దెల జితేందర్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి



సుభాష్‌చంద్రబోస్ కాలనీలో నివాళులర్పిస్తున్న ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య, జయన్న



ఎల్బీనగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, తదితరులు



మాదన్నపేటలో నివాళులర్పిస్తున్న బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు సహదేవ్ యాదవ్



బైరామల్‌గూడలో నివాళులర్పిస్తున్న అంబేద్కర్ యూత్ సభ్యులు యంజాల సురేష్, రాజు, నగేష్, వెంకటేష్, సతీష్

ప్రజలకు అందుబాటులో ఉంటా

● కాంగ్రెస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి మధుయాష్కీగౌడ్

వనస్థలిపురం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తానని టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి మధుయాష్కీ గౌడ్ అన్నారు. వనస్థలిపురం సుష్మ-రైతుబజార్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యాలయంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. దేశ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. దేశం మారుతుంది..కాంగ్రెస్‌ను కోరుతుందని పేర్కొన్నారు. తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న జనజాతర బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిగా జనం హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ మీడియా ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సామ రమణారెడ్డి, వజీర్ ప్రకాష్‌గౌడ్, మల్లారపు శాలిని, కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామి ఆలయ ఛైర్మన్ రఘుమారెడ్డి, మాజీ ఛైర్మన్ ఈశ్వరమ్మయాదవ్, ధర్మకర్త బబ్బూరి ఆనంద్‌కుమార్‌గౌడ్, వేములయ్య, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహయాదవ్, బీఎన్‌రెడ్డినగర్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, సుజాతారెడ్డి, సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మధుయాష్కీగౌడ్

ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలను భర్తీ చేయాలి



అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, సత్యం

బర్కత్‌పుర, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కాచిగూడ అభినందన్‌గ్రాండ్ హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణయ్య మాట్లాడుతూ.. ఉద్యోగాల భర్తీపై అన్ని రాజకీయ పార్టీలు విధానపరమైన ప్రకటన చేయాలన్నారు. రైల్వేలో 3.50 లక్షలు, బ్యాంకుల్లో 1.80 లక్షలు, ఐఏఎస్‌లు 1,625, ఏపీఎస్‌లు 1,770 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. బీసీ జాతీయ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణాలకు విధించిన షరతులను ఎత్తివేయాలన్నారు. బీసీల న్యాయమైన డిమాండ్ల సాధనకు జూన్‌లో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు కోల జనార్దన్, పి. సుధాకర్, నందగోపాల్, వేముల కృష్ణ ఉదయ్‌నేత, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ టీచర్ కోర్సులకు ఉచిత శిక్షణ

చిక్కడపల్లి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన టిప్‌టిక్ విహాన్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రీప్రైమరీ టీచర్ కోర్సులకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని సంస్థ డైరెక్టర్ కొంగర శ్రీనివాస్ తెలిపారు. ప్రీప్రైమరీ ఎడ్యుకేషన్, చైల్డ్‌సైకాలజీ, టీచింగ్ మెథడ్స్, చైల్డ్ హెల్త్ కేర్, స్కూల్ అడ్మినిస్ట్రేషన్, ప్రాక్టికల్స్ అంశాల్లో ఆరునెలల పాటు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఆసక్తిగలవారు ఈనెల 10వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. వివరాలకు 90300 31419 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి

పంజాగుట్ట, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): పంజాగుట్ట పీఎస్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. సోమాజిగూడ యశోద ఆస్పత్రి సమీపంలోని ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని వ్యక్తి(50) పడివున్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి అతన్ని పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్టు గమనించారు. మృతుడు నల్ల రంగు టీ షర్ట్, నేవీ బ్లూ కలర్ ప్యాంట్ ధరించాడు. ప్యాంట్ జేబులు తనిఖీ చేయగా ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ శోభన్ కోరారు.



రాజిరెడ్డి ఉద్యోగ విరమణ సభలో ప్రొఫెసర్ కోదండరాంరెడ్డి, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి తదితరుల

బీఆర్ఎస్ పాలనతో ఆర్టీసీ కార్మికులకు తీరని అన్యాయం : కోదండరాం

రాంనగర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని, ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలు జరిగాయని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, ఐఎన్‌టీయూసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాజిరెడ్డి ఉద్యోగ విరమణ సభ శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ముఖ్యఅతిథులుగా కోదండరాం, ఐఎన్‌టీయూజీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి. సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. రాజిరెడ్డి మూడు దశాబ్దాలకు పైగా కార్మిక నాయకుడిగా ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన ఉద్యోగ విరమణ చేసినప్పటికీ ఆరీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ నాయకుడిగా పోరాటంచేయాలని సూచించారు. జి. సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే చర్యలు త్వరలో పూర్తవుతాయన్నారు. కార్మిక సంఘాల పునరుద్ధరణ జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కె. రాజిరెడ్డి మాట్లాడుతూ.. కండక్టర్‌గా ఉద్యోగం ప్రారంభించి కార్మిక నాయకుడిగా ఎదిగానని తెలిపారు. భవిష్యత్‌లో కూడా కార్మికుల పక్షాన పోరాటం చేస్తానన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, మదర్ డెయిరీ పూర్వ ఎండీ యుగేందర్‌రెడ్డి, టీఎస్ ఆర్టీసీ ఐఎన్‌టీయూసీ విభాగం అదనపు కార్యదర్శులు అబ్రహం, గోపాల్, సాయిరెడ్డి, తెలంగాణ ఉద్యమ కారుల వేదిక నగర అధ్యక్షుడు ఆర్. ప్రకాష్, లారీ కం ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు ఆర్‌డీ చంద్రశేఖర్, నల్లవెల్లి అంజిరెడ్డి తదితరులు పాల్గొని రాజిరెడ్డిని సత్కరించారు.

భక్తుల ఇంటికే సీతారాముల తలంబ్రాలు

హయత్‌నగర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): భద్రాచల సీతారాముల తలంబ్రాలు ప్రజలకు అందజేయడానికి ఆర్టీసీ కార్గో కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు హయత్‌నగర్ డిపో-1, 2 డిపో మేనేజర్ జలగం విజయ్, శ్రీనివాస్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. తలంబ్రాలను బుక్ చేసుకోవడానికి ఎల్బీనగర్, ఆటోనగర్, హయత్‌నగర్‌లోని కార్గో కౌంటర్‌లో ఈ నెల 18లోగా రూ. 151 చెల్లించి రసీదు తీసుకోవాలన్నారు. సీతారాముల కల్యాణం జరిగిన తరువాత 15 రోజుల్లో తలంబ్రాలు పార్సిల్ ద్వారా ఇంటికే అందించనున్నట్లు తెలిపారు. భద్రాచల సీతారాముల కల్యాణాన్ని ప్రత్యక్షంగా చూడలేని భక్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఇతర వివరాలకు కార్గో ఎగ్జిక్యూటివ్ అమరేందర్‌రాజు, ఫోన్.. 93907 74100, మురళీధర్ ఫోన్.. 73861 87599లో సంప్రదించాలని సూచించారు.